## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

**: పరిరక్షణ చట్టం-2019పై అవగాహన పెంచాలి : జాయింట్ కలెక్టర్**

**కర్నూలు, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు, మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. బుధవారం నగరంలోని కేవిఆర్ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించిన వినియోగదారుల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 18 నుండి 24 వరకు జిల్లావ్యాప్తంగా జాతీయ వినియోగదారుల వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. ప్రతి వ్యక్తి రోజువారీ జీవితంలో వివిధ వస్తువులు, సేవలను వినియోగిస్తున్న నేపథ్యంలో, వినియోగదారులు తమకు చట్టపరంగా కలిగిన హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని సూచించారు. నాణ్యమైన వస్తువులు, సరైన సేవలు పొందడం ప్రతి వినియోగదారుడి హక్కు అని స్పష్టం చేశారు. లోపభూయిష్టమైన వస్తువులు లేదా నాణ్యతలేని సేవలు అందించిన సందర్భాల్లో వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019 ప్రకారం సంబంధిత వినియోగదారుల ఫోరమ్‌లను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు చర్యలు చేపడుతున్నాయని, వాటిని ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎం. రాజా రఘువీర్, డీఎం సివిల్ సప్లై వెంకట రాముడు, జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులు నజ్మా కౌసర్, నారాయణ రెడ్డి, రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ లాలేప్ప, తూనికల శాఖ డిప్యూటీ కంట్రోలర్ దయాకర్ రెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్ ఫుడ్ సేఫ్టీ కూర్మనాయక్, అసిస్టెంట్ కమిషనర్ కమర్షియల్ టాక్స్ కైక, జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ, జిల్లా కార్యదర్శి వినియోగదారుల రక్షణ మండలి శివ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలను.. పరిష్కరించడమే తమ లక్ష్యం..!

**: ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్‌రెడ్డి**

**డోన్ రూరల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త :**

డోన్ నియోజకవర్గం లోని ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు బుధవారం పట్టణంలోని తారక రామ్ నగర్ సమీపంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తుందన్నారు అందరూ బాగానే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చిన్న సమస్య వచ్చిన వాటిని పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు వెంటనే ఫార్వర్డ్ చేయడం జరుగుతుందని కావున ప్రజలు తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు అదేవిధంగా కూటమి ప్రభుత్వం వల్లే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ప్రజలు గమనించాలన్నారు ఇతర వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ ప్రసాద్ గౌడ్ పట్టణ అధ్యక్షులు టి రాఘవేంద్ర గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్ మాజీ ఎంపీపీ శేష్ పని గౌడ్ సీనియర్ న్యాయవాది ఆంజనేయ గౌడ్ దేవరకొండ వెంకట్ నారాయణ గౌడ్ గుండాల జయరాముడు బ్రహ్మానంద రెడ్డి చంద్ర పల్లి లక్ష్మీనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# శాంతి సందేశమే..
# క్రిస్మస్ పండుగ..!

**ప్రేమ, క్షమాభావం, మానవత్వ విలువల ప్రాధాన్యం**
**సమాజంలో సామరస్యాన్ని పెంపొందించాలి**
**ప్రపంచమంతా శాంతియుతంగా జరుపుకునే పండుగ క్రిస్మస్**



పండుగ ప్రేమ, త్యాగం, శాంతి, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమాభావం, పరస్పర సహకారం వంటి విలువలు నేటి సమాజానికి అత్యంత అవసరం. లోకరక్షకుడిగా క్రైస్తవులు నమ్మే యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ ప్రపంచవ్యాప్తంగా అత్యంత వైభవంగా ప్రారంభమైంది. కులమతాలకు అతీతంగా శాంతిసౌభ్రాతృత్వం.. అనే సందేశంతో ఈ పండుగను జరుపుకోవడం విశేషం.





**నంద్యాల, డిసెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధిః** క్రైస్తవ ధర్మశాస్త్రం ప్రకారం, సుమారు రెండు వేల ఏళ్ల క్రితం బెత్లెహేములోని ఒక పశువుల పాకలో కన్య మరియమ్మకు యేసు జన్మించారు. మానవాళిని పాపాల నుండి విముక్తి చేయడానికి, లోకంలో ప్రేమను పంచడానికి దేవుడే నరుడిగా జన్మించాడని భక్తుల నమ్మకం. అందుకే ఈ రోజును "శుభ వార్త" అందించే రోజుగా పరిగణిస్తారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, పేదలకు సహాయం చేయడం, శత్రువులను క్షమించడం మరియు పొరుగువారిని ప్రేమించడం ఈ పండుగలోని అసలైన అంతరార్థం. "భూమి మీద దైవకృప పొందిన మనుషులకు సమాధానం కలుగును గాక" అనే శుభవాక్యంతో క్రైస్తవ సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు.

ఈ పండుగ సందర్భంగా ప్రజలంతా మతభేదాలను పక్కన పెట్టి ఐక్యతతో కలిసి ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని క్రైస్తవ మత పెద్దలు సూచించారు. ముఖ్యంగా యువత సమాజానికి సేవ చేసే దిశగా ముందుకు సాగాలని, పేదలు, నిరుపేదలకు సహాయహస్తం అందించడం ద్వారా క్రిస్మస్ యొక్క అసలైన సందేశాన్ని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగను నిర్వహిస్తూ, పరస్పర గౌరవం, సోదరభావంతో మెలగాలని కోరారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.

## రబీకి యూరియా కొరత ఉండదు

**: 66777 మెట్రిక్ యూరియా రడీ**

**నంద్యాల, డిశంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లాకు రబీ సీజన్‌లో యూరియా కొరత ఉందని సీజన్‌కు సరిపడు యూరియాను ప్రభుత్వం సిద్ధం చేసిందని జిల్లా వ్యవసాయ అదికారి వెంకటేశ్వర్లు చెప్పారు. 2025,2026కు గాను రబీలో అన్ని పంటలకు 66777 మెట్రిక్ టన్నుల యూరియా సిద్దంగా ఉందని చెప్పారు. యూరియాను ఒక పద్ధతి ప్రకారము విడుదల చేయడము జరుగుతుందని చెప్పారు. నంద్యాల జిల్లాకు 30059 మెట్రిక్ టన్నుల యూరియా కావల్సి ఉండగా ప్రస్తుతము 13865 మెట్రిక్ టన్నుల యూరియానెఉ కోఅపరెట్వు సొసైటీల్లో అర్‌యస్‌కెమార్కెఫెడ్ గోదాముల యందు రీటేల్,హెల్‌స్సె గోదాముల కంపెనీ గోదాముల్లో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందన్నారు.నంద్యాలలోఇప్పటికి వరకు ఎరువుల కొరత లేదని స్వదేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాల్లో ఉత్పత్తి అవుతుందన్నారు. రాబోవు పంట కాలంలో రైతులకు యూరియా కొరత లేదన్నారు. నూతనంగా రూపొందిన సాంకేతికత అబివృద్ధి పరిచిన నానో యూరియా నానో డిఏపి అందుబాటులోకి తీసుకోచ్చిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సవహిస్తున్నాయని అన్నారు. డీలర్లు ఎవరైనా ప్రభుత్వం నిబందనులు ఉల్లగించిన అదిక దరకు అమ్మిన కుత్రిమ కొరత సృష్టించిన లైసన్సు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**: రోడ్ విస్తరణ, జంక్షన్ అభివృద్ధి పనులు చేయాలి**
**: హిట్ అండ్ రన్ కేసులు వేగంగా పరిష్కరించాలి**



**కర్నూలు, డిసెంబర్ 24, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రాంతాల్లో మళ్లీ ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించిన రహదారి ప్రాంతాల్లో బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు, ఇల్యూమినేషన్ లైటింగ్ ఏర్పాటు చేయాలని గత సమావేశంలో సూచించామని తెలిపారు. అయితే నేషనల్ హైవే అనంతపురం స్ట్రెచ్‌లో ఇంకా పనులు పూర్తికాలేదని పేర్కొన్నారు. వెల్దుర్తి వరకు సైన్ బోర్డులు, ఇల్యూమినేషన్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అనంతపురం పీడీని ఆదేశించారు. నేషనల్ హైవే స్ట్రెచ్‌లలో మీడియన్స్ నిర్వహణ సక్రమంగా లేదని, మొక్కలను కట్ చేయకుండా వదిలేశారని పేర్కొంటూ, మీడియన్స్‌ను సక్రమంగా నిర్వహించాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, నేషనల్ హైవే అనంతపురం స్ట్రెచ్‌లో సైన్ బోర్డులు, ఇల్యూమినేషన్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అనంతపురం పీడీని ఆదేశించారు. స్టేట్ హైవే, నేషనల్ హైవే అప్రోచ్ రోడ్లకు సంబంధించిన స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్‌ఈ మహేశ్వర రెడ్డి, కర్నూలు ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్టీవో భరత్, ఎన్‌హెచ్ కడప పీడీ అశోక్ కుమార్, ఏపీఎస్‌ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీనివాసులు, ఎన్‌హెచ్ కర్నూలు, అనంతపురం పీడీలు తరుణ్ కుమార్, నేషనల్ హైవే ఎస్‌డీసీ సునీత, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా..అక్రమ మద్యం..!

**: అక్రమ మద్యం పట్టుకున్న పెద్దతుంబళం పోలిసులు**

**ఆదోని క్రైం డిశంబరు 24 ప్రబాతవార్త :**

కర్నూలు జిల్లా ఎస్ పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఆదోని డిఎస్‌పి హేమలత సూచనల మేరకు, ఆదోని రూరల్ సి.ఐ నల్లప్ప సార్ గారి స్వీయ పర్యవేక్షణలో, పెద్దతుంబలం ఎస్.ఐ విద్యా శ్రీ తన సిబ్బంది వెంకటేష్ నాయక్, నరసింహులు అక్రమ మద్యం రవాణాను అరికట్టడానికి బృందంగా ఏర్పడి ఈరోజు అనగా 24.12.2025 తేదీన విదులలో బాగంగా రాత్రి గణేకల్ గ్రామంకి చేరి రామదాసు కూల్ డ్రింక్ షాప్ లో సోదా చేయగా వివిద రకాల మద్యం బాటీల్లు సీజ్ చేసి అతడిపై కేసు నమోదు చేసినాము. ముద్దాయి పరారీలో ఉన్నాడు. పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలిగా.. గుడిసె కృష్ణమ్మ

**: ప్రధాన కార్యదర్శిగా పూల నాగరాజు బాధ్యతల స్వీకరణ**





**కర్నూలు హాస్పటల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆమోదంతో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలిగా శ్రీమతి గుడిసె కృష్ణమ్మ ని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూల నాగరాజు ని నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇప్పటివరకు జిల్లా పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన పాలకుర్తి తిక్కా రెడ్డి , ఈ రోజు (24122025) కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె కృష్ణమ్మ , ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు అధికారికంగా బాధ్యతలను అప్పగించారు. అనంతరం నూతన అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు , మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు , మాజీ మంత్రి కె.ఈ. ప్రభాకర్ , చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ , పార్టీ నాయకులు కె.వి. సుబ్బారెడ్డి తదితరులు, పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తిక్కా రెడ్డి మాట్లాడుతూ, గత సార్వత్రిక ఎన్నికలకు ముందు 15న గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు తనకు జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారని, పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకత్వం సూచించిన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడంలో, పార్లమెంట్ అభ్యర్థి విజయంలో శక్తివంచన లేకుండా కృషి చేశామని, 1999 తరువాత జిల్లాలో అత్యధిక స్థానాలు సాధించడంలో పార్టీ ఆదేశాల మేరకు పనిచేశానని పేర్కొన్నారు. ప్రస్తుతం అధ్యక్ష పదవిలో మార్పు నేపథ్యంలో కర్నూలు జిల్లా పార్టీ బాధ్యతలను శ్రీమతి గుడిసె కృష్ణమ్మ అప్పగించామని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూల నాగరాజు ని నియమించారని తెలిపారు. బీసీలు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం తెలుగుదేశం పార్టీకి కొత్తకాదని, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇద్దరు మహిళలకు కీలక బాధ్యతలు అప్పగించడం శుభ పరిణామమని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు , లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, పార్టీని విజయపథంలో నడిపించేందుకు నూతన అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి నాయకత్వంలో జిల్లాలోని నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# జలక(ళే)నా..!?

**● పథకానికి మంగళం ● రైతుల నిరాశ..**

"బీడు భూములను మాగాణిగా మార్చేందుకు. రైతులకు మేలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జలకళ పేరుతో బోర్లు ఏర్పాటు చేస్తున్నది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రభుత్వం ఏర్పడి 18నెలలు దాటినా ఖిజలకళఖి ఊసే లేకుండా పోయింది. దీంతో రైతుల్లో నిరాశ వ్యక్తమవుతోంది."





**కర్నూలు డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలో పేద రైతుల భూములకు నీటి సౌకర్యం కల్పించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో ఎన్టీఆర్ జలసిరి పేరుతోనూ, గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ఆర్ జలకళ పేరుతోనూ పథకాన్ని అమలు చేశారు. కరెంటు, నీటివసతి లేక బీడుగా మారి, పిచ్చిమొక్కలతో అడవులను తలపిస్తున్న భూములు ఈ పథకం ద్వారా సస్యశ్యామలం అయ్యాయి. ఐదు ఎకరాల మెట్ట, మూడుఎక రాల మేర మాగాణి ఉన్న పేద రైతులకు ఈ పదకాన్ని అమలు చేశారు. అలాంటి వారికి ఉచితంగా బోరు వేయడంతో పాటు, పొలాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. దీంతో సాగులోలేని వందల ఎకరాలు సాగులోకి వచ్చాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక వైఎస్ఆర్ జలకళను ఎన్టీఆర్ జలసిరిగా పేరు మార్చారు. ఇక అప్పటి నుంచి పథకం అమలు కావడం లేదు. పేరు మార్చాక పథకానికి సంబంధించి నూతన విధి, విధానాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని, పథకాన్ని కొనసాగిస్తారని పేద రైతులు ఎదురుచూశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18నెలలు దాటినా, ఆ పథకానికి సంబంధించి ఎలాంటి ఊసే లేదు. దీంతో ఈ పథకానికి మంగళం పలికినట్టేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఆగిన చెల్లింపులు..! గత వైసీపీ ప్రభు త్వంలో జిల్లాలో వైఎస్ ఆర్ జలకళ పేరుతో నియోజ కవర్గానికి ఒక్కో బోరు యంత్రాన్ని సిద్ధం చేశారు. బోర్ల ఏర్పాటుకు పెద్దఎత్తున ప్రచారం చేశారు. గత ఐదేళ్లలో వేళల్లో వరకు బోర్లు మాత్రమే వేశారు. వాటికి రూ.కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉంది. అందులో 30 నుంచి 40శాతంబిల్లులు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ దఫా కొత్త బోర్లను వేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందని ఆశించగా, అలాంటి ప్రకటన ఏమి రాలేదు. ఈ విషయమై పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి జలకళ పథకాన్ని అమలు చేసేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## రైతు బజార్‌లో.. ప్లాస్టిక్ కవర్లపై దాడులు




**కర్నూలు అర్బన్ డిసెంబర్ 24 ప్రభాతవార్త :**

కర్నూలు నగరంలోని సి క్యాంపు రైతు బజార్‌లో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాజు ఆధ్వర్యంలో రైతు బజార్‌లోని కిరాణం అంగళ్లలో ఆకస్మిక సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వ్యాపారస్తులను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లు దొరికిన 7 గురు వ్యాపారస్తులను ప్రతి వ్యాపారిపై రూ.750 చొప్పున చలానాలు విధించారు. మున్సిపల్ సిబ్బందికి రైతు బజార్ సిబ్బంది వారి సహకారం అందించారు. అదే విధంగా రైతు బజార్ పరిసర ప్రాంతాలతో పాటు నగరంలోని సీ. క్యాంప్, బీ. క్యాంప్ ప్రాంతాల్లో కూడా మున్సిపల్ అధికారులు సోదాలు నిర్వహించినట్లు వారి దగ్గర కూడా ప్లాస్టిక్ వివరణ స్వాధీనం చేసుకొని చలానాలు విధించామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలిగే నష్టంపై వ్యాపారులకు అవగాహన కల్పిస్తూ, ఇకపై ప్లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తిగా నిలిపివేయాలని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు. నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# బాల్య వివాహాలపై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం

**నందికొట్కూరు, డిసెంబరు 24, ప్రభాతవార్త:** నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి.లీల వెంకటశేషాద్రి వంద రోజుల బాల్య వివాహ్ రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మండల న్యాయాధికారిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్తానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు మన వంతు భాధ్యత పై అవగాహన సదస్సు నిర్వహించచి 8,9,10 తరగతి విద్యార్థినీ



విద్యార్థులచే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది ఎస్.మద్దయ్య, కుమార్, పారా లీగల్ వాలెంటరీ డి.శోభారాణి, కేజియా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పావని, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

**సబ్‌జైలును తనిఖీ చేసిన జడ్జి**

పట్టణంలోని సబ్‌జైల్ (ఉపకారాగారము) ను జడ్జి లీలా వెంకట శేషాద్రి అకస్మిక తనిఖీ చేశారు. జైల్ లోని ముద్దాయిలతో వారి సమస్యలు ఉంటే ఆన్‌లైన్ 15100 ద్వారా సమస్యలను తెలుపు కోవచ్చునన్నారు. జైల్‌లోని లీగల్ ఎయిడ్ క్లినిక్ సంధర్శించి దాని ప్రాముఖ్యతను గురించి ముద్దాలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ప్యానల్ న్యాయవాది మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**జూపాడుబంగ్లా, డిసెంబరు 24, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బాస్కరాపురం గ్రామంలో క్రిస్మస్ పండుగ సంధర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు క్రిస్మస్ సందర్భంగా నిర్వహించే ఈ పోటీలను స్నేహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. అంతకు ముందుకు టిడిపి నాయకులు, అధికారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపిడివో గోపికృష్ణ, మల్లికార్జున గ్రామ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ ప్రైమ్ స్కూలులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఆస్పరి, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో నారాయణ ప్రైమ్ ఇంగ్లీషు మీడియంలో స్కూలులో ముందస్తూగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్య్కమంలో పాఠశాల డైరెక్టర్ దీప్తి, ప్రధానోపాధ్యాయులు కలిద్ మాట్లాడుతు క్రిస్మస్ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ అని, విద్యార్థులకు క్రిస్మస్ యొక్క విశిష్టతను వివరించారు. విద్యార్థులతో క్రిసమస్ తాత వేషాదారణతో వేసిన నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఈశ్వర్, నీలకంఠ, లావణ్య, నరసింహ్, అంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ జయంతి ఉత్సవాలు

**ఆస్పరి, డిసెంబరు 24, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సిపిఐ శతజయంతి ఉత్సవాలను సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని కైరుప్పల, పుప్పాలదొడ్డి, బిల్లేకల్లు, ముత్తుకూరు, గ్రామాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ముఖ్య అతిథులుగా హాజరై జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు భారత కమూఖ్యునిస్టు పార్టీ 1925 డిసెంబరు 26న ఆవిర్భవించిందని, భారతగడ్డపై సిపిఐ వందేళ్ళు పూర్తి చేసుకొని ఎన్నో పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఉందన్నారు. పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. సిపిఐ పార్టీ నూరు ఏళ్ళ పూర్తి చేసుకున్న సంధర్భంగా ప్రతి గ్రామంలో శత జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, రమేష్, బడేసాబ్, రంగన్న, జయరాముడు, సుంకన్న, హనుమంతు, అంజనయ్య, ప్రకాష్, రామచంద్ర, వెంకటేష్, హేమంత్ పాల్గొన్నారు.

## ఆస్పరి ఎస్సైగా మారుతి



**ఆస్పరి, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఆస్పరి అప్గ్రేడ్ పోలీసు స్టేషన్ నూతన ఎస్సై గా మారుతి బుధవారం పదవి భాధ్యతలు చేపట్టారు. కర్నూలు స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తూ ఇక్కడికి బదిలిపై వచ్చారు. ఆయన మాట్లాడుతు గ్రామంలో ఎవరరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిత్యం పోలీసుల నిఘా ఉంటుందని, మండలంలో ప్రశాంతతకు ఎవరు భంగం కలిగించిన చర్యలు తప్పవని కావున గొడవలకు మండల ప్రజలు తావివ్వకుండా అందరు కలిసికట్టుగా ఉండాలని, ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఎస్సై సూచించారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం



**నందికొట్కూరు, డిసెంబరు 24, ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్. వి.చిట్టెమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి, వాణిజ్య విభాగం అధ్యాపకులు డాక్టర్.పరిమళాదేవి, కమలాకర్ మరి కొంత మంది విద్యార్థులు వినియోగదారుల హక్కులు మరియు రక్షణపై ప్రసంగించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురషా ్కరించుకొని ఇర్వహించిన వ్యాస రచన, వక్తృత్వం, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

## పి.4 కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**నందికొట్కూరు, డిసెంబరు 24, ప్రభాతవార్త:**



పట్టణంలో నూతనంగా ఏరావటు చేసిన పి.4 కార్యాలయంలో జరిగిన ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిఇంచారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి నియోజక వర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంభరాలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్రమణ్యం శర్మ, డిప్యూటి ఎంపిడివో వి.ఆర్.నాయక్, కార్యాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పలుచాని మహేశ్వరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవాణి హైస్కూల్‌లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**నందికొట్కూరు, డిసెంబరు 24, ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్ ఇంగ్లీష్ నందు ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ ఎన్.హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఆదికాండము మొదలు ప్రకటన గ్రంథం వరకు దేవుని వాక్యము చదువుతున్నపుడు దేవుడే ప్రత్యక్షంగా మనతో మాట్లాడుతున్నట్లు చెప్పడం జరిగింది. ఇరుగు పొరుగు వారిని ప్రేమించండి. మంచి మార్గంలో నడవండి అని తెలిపారు. పిల్లలు చేసిన కార్యక్రమాలు పలువురిని అకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, డి.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చూడముచ్చటగా ముస్తాబైన చర్చిలు

**రుద్రవరం, డిసెంబరు 24, ప్రభాతవార్త:**



నేడు జరగనున్న క్రిస్టమస్ వేడుకలకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో చూడముచ్చటగా చర్చిలు ముస్తాబయ్యాయి. మండల కేంద్రం రుద్రవరంతో పాటు యల్లావత్తుల, చిన్నకంబలూరు, బీరవోలు, శ్రీరంగాపురం, పెద్దకంబలూరు, ఆలమూరు, నర్సాపురం, ముకుందాపురం, చిత్రేణిపల్లె, ముత్తులూరు, చందలూరు, మందలూరు, ఎర్రగుడి దిన్నె, పేరూరు, అప్పనపల్లె, కొండమాయపల్లె మరియు ఇతర గ్రామాల్లో క్రైస్తవులు తమ చర్చిలకు రంగు రంగులు విరాజిల్లె విద్యుత్ దీపాలతో పాటు కలర్‌ఫుల్ కాగితాలతో చూడచక్కగా ముస్తాబు చేశారు. బుధవారం రాత్రి నుండి క్రైస్తవులందరు క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు.

## క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైన చర్చీలు

**వెలుగోడు, డిసెంబరు 24, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన వెలుగోడు పట్టణంలో క్రిస్మస్ వేడుకలకు సి.ఎస్.ఐ. ఆర్.సి.ఎం, చర్చీలు ప్రతే ్యక అలంకరణలతో సిద్ధమయ్యాయి. ఈనెల 25న జరిగే క్రిస్మస్ పండుగ సంధర్భంగా పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో చర్చీలను అంగరంగ వైభవంగా విధ్యుత్ బల్బుల అలంకారతో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. వాటిని తిలకించేందుకు ప్రజలు ఆసక్తి చూపారు.

## ఇద్దరు ఎస్సైలను సస్పెండ్ చేయాలి

**పత్తికొండ, డిసెంబరు 24, ప్రభాతవార్త:**

పట్టణంలోని నాలుగు స్థంభాల మండపం వద్ద కోర్టులో ఉనన ముద్దాయిని తీసుకు వెళ్ళినందుకు కోర్టు పరిధిలో ఉన్నటువంటి అడ్వకెట్‌ను పత్తికొండ ఎస్సై, చిప్పగిరి ఎస్సై లు తోయడంతో అడ్వకెట్లు తీవ్ర అభ్యంతరం తెలుపుతు నిరసన తెలిపారు. ఎలాంటి విచారణ చేయకుండా అడ్వకెట్‌పై చేసుకోవడం దారుణమని వెంటనే ఇద్దరు ఎస్సైలపై చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో శ్రీచైతన్యవిద్యాసంస్థల డైరెక్టర్



**మహానంది, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ చైతన్యవిద్యాసంస్థల డైరెక్టర్ జాన్సీ లక్ష్మీ పూజలు నిర్వహించారు. బుధవారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన ఆమెకు ఆలయ ఉద్యోగులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవి సమేత మహానందీశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణమండపంలో వేదపండితులు శాంతారామ్ భట్ వేదమంత్రోచ్చరణ మధ్య ఈవో శ్రీనివాసరెడ్డి స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఏఈవో మధు, వున్నారు.

## ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న గుంత

**– పండుగకు ముందు కిందపడిన నలుగురికి గాయాలు – అమృతపథకం ప్రధాన పైపులైన్ లీకేజి**



**నంద్యాల, డిసెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పట్టణం డేనియల్‌పురంలో ప్రమాదాలకు ఆ రోడ్డు ఆహ్వానం పలుకుతుంది. క్రిస్టమస్ పండుగ ముందు అటువైపు నివసిస్తున్న కొందరు యువత గుంతలో పడి గాయపడినట్లు సమాచారం. ఈరోడ్డులోని అమృతపథకం ప్రధాన పైపులైన్ లీక్ కావడంతో నీరు వృధాగా పోతుంది. ప్రధానంగా ఆ సీసీ రోడ్డు కింద లెవెలింగ్ లేకపోవడంతో ఒకవైపు కుంగిపోయి పెద్ద గుంతపడింది. మరో వైపు రోడ్డు కిందభాగంలో కూడ లెవెలింగ్ లేదని ఎప్పుడైనా కుంగిపోయే అవకాశం ఉందని ఆప్రాంత ప్రజలకు భయాందోళనలకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే డేనియల్‌పురం ప్రధాన రహదారి కొద్దిరోజులుగా కుంగిపోయింది. ఒకవైపు రోడ్డు కుంగి పోవడంతో అటువైపు రోడ్డుపై నిత్యం వాహనాలు వస్తుండడంతో వాటిని తప్పించుకోబోయే కిందపడి గాయాలపాలవుతున్నారు. ప్రధానంగా ఆ రోడ్డులోనే అమృతం ప్రధాన పైపులైన్ వెళ్తుంది ఆ పైపులైన్ లీకేజీ కావడంతో నీరు వృధాగా పోతుంది. నేతలు, అధికారులు ఇటువైపు వెళ్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. క్రిస్టమస్ పండుగ కావడంతో అటువైపు వెళ్లాలంటేనే భయ పడే పరిస్థితి నెలకొంది. ఏమిటంటే డేనియల్‌పురంలో అత్యధికంగా మున్సిపాలిటిలో వివిధ భాగాల్లో పనిచేస్తున్న వారు అధికంగా ఉన్నా ఆ ప్రాంత సమస్య పరిష్కారం కాలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పెద్ద ప్రమాదం జరగకముందే అధికారులు పరిశీలించి మరమ్మత్తులు చేయాలని ఆప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## వినియోగదారుల చట్టం గురించి తెలుసుకోవాలి

**కర్నూలు విద్య, డిసెంబరు 24, ప్రభాతవార్తః**



ప్రతిఒక్కరు వినియోగదారుల చట్టం గురించి తెలుసుకొని ప్రశ్నించడం నేర్చుకోవాలని జిల్లా వినియోగదారుల చట్టం గురించి తెలుసుకొని ప్రశ్నించడం నేర్చుకోవాలని జిల్లా వినియోగదారుల హక్కుల రక్షణ సంఘం సెక్రెటరీ విష్ణుమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్ ్సిటి సిల్వర్ జూబ్లి కళాశాలల ఆర్థికశాఖ విభాగం వాణిజ్యశాఖ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా విష్ణుమోహన్‌రెడ్డి హాజరయి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత ్సవం డిసెంబరు 24న జరుపుకుంటారని ఈదినోత్సవం వినియోగదారుల హక్కులను కాపాడడానికి అవగాహన కల్పించడానికి జరుపుకుంటున్నారన్నారు. విశ్రాంత వాణిజ్యవిభాగం అధ్యాపకులు బాలకృష్ణశెట్టి మాట్లాడుతూ ఈమధ్యకాలంలో వ్యాపారస్థులు నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తున్నారని వాటిని వినియోగదారులు గుర్తించి ప్రశ్నించాలన్నారు. ప్రశ్నించకపోతే కల్తీదారులు పెట్రేగిపోతారని ఆయన యువతకు సూచించారు. డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.నాగరాజుశెట్టి, డీన్ అఫ్ డా.అక్తర్ బాను, ఆర్థికశాఖ విభాగాధిపతి డా.యల్లా కృష్ణ వాణిజ్యశాఖ విభాగాధిపతి డా.గంగాధర్, వాణిజ్యవిభాగం అధ్యాపకులు ఈఎం హరిష్ బాబులు మాట్లాడుతూ వినియోగదారులకు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో కమిషన్‌లు ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డా.దలవాయి శ్రీనివాసులు, డా.విఎం రాజశేఖర్, డా.సవితాదేవి, డా.నాగసురేష్, డా.ఫామిదా బేగం, డా.పార్వతి, డి నాగమణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మహానంది, డిసెంబరు 24, ప్రభాతవార్తః** విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నంద్యాల శక్తి టీమ్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ డిఎన్ ప్రసాద్ కోరారు. బుధవారం మహానంది మండల తమడపల్లె, బుక్కాపురం గ్రామాల్లో మండల పరిషత్ పాఠశాల విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మత్తుపదార్థాల వినియోగం వాటి వల్ల కలిగే దుష్పలితాలు అవగాన కలిగి ఉండాలన్నారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యానేరమని, సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వేధించి అసభ్యకరంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు గానీ, 112 నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారన్నారు. శక్తియాప్‌ను ప్రతిఒక్క విద్యార్థిని డౌన్‌లోడ్ చేసుకొని అత్యవసర సమయంలో సహాయం పొందాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. ఈకార్యక్రమంలో శక్తి టీమ్ సభ్యులు మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జైకిసాన్ ఫౌండేషన్ అవార్డుల ప్రధానోత్సవం

**కర్నూలు విద్య, డిసెంబరు 24, ప్రభాతవార్తః**



రైతు దినోత ్సవాన్ని పురస్కరించుకొని ఎనిమిదవ జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంతపురంలో రైతులకు అవార్డు ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను సత్కరించారు. ఈకార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను సత్కరించారు. ఈఅవార్డులలో కర్నూలు జిల్లాకు చెందిన శ్రీనివాసులుయాదవ్‌కు గౌరవ పురస్కారం లభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వ్యవసాయ రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈఅవార్డు అందజేయడం అభినదనీయమని పలువురు పేర్కొన్నారు.

## వసతిగృహా నిర్మాణానికి సహకరించాలి

**–ఈవో**

**మహానంది, డిసెంబరు 24, ప్రభాతవార్తః**



శ్రీకామేశ్వరీ సహిత మహానందీశ్వరస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థమై నిర్మిస్తున్న వసతి గృహాల నిర్మాణానికి సహకారాన్ని అందించాలని నంద్యాల మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని ఈవో శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం నంద్యాలలోని మాజీ ఎంపీ పోచా నివాలసంలో ఈవో కలిసి వేదపండితులు రవిశంకర్ అవధాని, వేదమంత్రోచ్చరణ మధ్య శాలువకప్పి స్వామిారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం క్షేత్ర పరిసరాల్లో భక్తుల కోసం నిర్మిస్తున్న వసతి గృహాల నిర్మాణానికి చేయూత అందించాలని కోరారు. అలాగే ఎప్పటి నుంచో అనవాయితీగా చేస్తున్న వైకుంఠ ఏకాదశి రోజు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఏఈవో మధు తదితరులు పాల్గొన్నారు.

## కంది కొనుగోలు నిర్ణయానికి స్వాగతం

**–బొజ్జా దశరథరామిరెడ్డి**

**నంద్యాల, డిసెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధిః**



కందిపంట కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్వాగతించారు. ఈసందర్భంగా బుధవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జొజ్జా మాట్లాడుతూ కందులు, పెసలు, మినుములు కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వంకేంద్రానికి రాసిన ఉత్తరానికి స్పందించి కేంద్ర ప్రభుత్వం కందుల కొనుగోలుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 4 లక్షల ఎకరాల్లో కందిసాగు జరగ్గా దాదాపు లక్ష 60 వేల టన్నులు ఉత్పతి జరగే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుత నిర్ణయం ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కంది ఉత్పాదనలో సుమారు 25 శాతం మాత్రమే కొనుగోలు జరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పండించిన మొక్కజొన్న కనీస మద్దతు ధరకంటే సుమారు రూ.600 తక్కువ ధరకు అమ్ముడు అవుతున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించలేదని ఆయన అవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రకటనలతో కాలయాపన చేయకుండా సరైన సమయంలో అవసరమైన పరిణామంలో అన్ని అరుతడి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఎర్రం శంకర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్‌రావు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవు

**–ఎస్ఐ జయప్ప**

**రుద్రవరం, డిసెంబరు 24, ప్రభాతవార్తః**



ఆటోలు నడిపే వారు పరిమితికి మించి తమ ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ జయప్ప అన్నారు. బుధవారం మండల పరిధిలోని నర్సాపురం నాలుగు రోడ్ల కూడలిలో పలు వాహనాలను తనిఖీచేశారు. ఈసందర ్భంగా ఆటో యజమానులతో అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోల్లో టాప్‌పై ప్రయాణికులను ఎక్కించుకున్నట్లయితే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలు నడిపేవారు ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతిఒక్కరు లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. సెల్‌ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడిపరాదన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదన్నారు. నిబంధనలు అతి క్రమిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి

**కొత్తపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో భూ రీ సర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దార్ ఉమారాణి రైతులకు సూచించారు. ఆమె బుధవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో రైతులతో బుధవారం డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న ఆధ్వర్యంలో తహశీల్దార్ గ్రామ సభ నిర్వహించారు. ఈసదర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ త్వరలో నిర్వహించే రీ సర్వేకు ప్రతిరైతు సహకరించాలని సూచించారు. సర్వే సమయంలో వారి పొలాల వద్ద ఉండి హద్దులు చూపించాలన్నారు. అదేవిధంగా అన్ని ధృవపత్రాలు ఉంచుకోవాలని సూచించారు. పొలాల సమస్య ఏమైనా ఉంటే ఈ రీ సర్వే ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర ్పంచ్ చందమాల శోభలత, మండల సర్వేయర్ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## కర్నూలు నుండి శాయి స్పోర్ట్స్ హాస్టల్‌ను తరలిస్తే చూస్తు ఊరుకోం..

**– హైకోర్టులో పిల్ వేసి స్టే తీసుకువస్తాం – వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి**

**కర్నూలు విద్య, డిసెంబరు 24, ప్రభాతవార్తః**




కర్నూలు శాయి సో ్పర్ట్స్ హాస్టల్‌ను తిరుపతికి తరలిస్తే చూస్తు ఊరు కో బో వ ని వైఎసా ్సర్‌సీపీ జిల్లా అధ్యక్షులు కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి హెచ్చ రించారు. బుధ వారం కర్నూలు స్టేడియం ఎదుట క్రీడా కారులు, క్రీడా సంఘాల ప్రతి నిధులు పెద్ద సంఖ్యలో హాజరయి నిరసన కార్య క్రమం నిర్వ హించారు. క్రీడాకారులకు సంఘీభావం తెలిపి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరానికి తలమానికంగా ఉన్న స్పోర్ట్స్ హాస్టల్‌ను తిరుపతి నగరానికి తరలించడం సిగ్గుచేటన్నారు. నగరంలో వున్న స్పోర్ట్స్ అఫ్ అథారిటి అఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్‌ను కాపాడుకోలేని నేతలు కర్నూలు నగరాన్ని సో ్పర్ట్ ్స సిటీగా ఎలా తీర్చిదిద్దుతారో చెప్పాలని ప్రశ్నించారు. కర్నూలు నుండి మానవహక్కుల కమిషన్, లోకాయుక్తా, వక్ ్ఫ తరలించే ప్రయత్నం చేశారు. వాటిని కోర్టు ద్వారా అడ్డుకున్నాం, కర్నూలు అభివృద్ధికి స్థానిక నేతల స్పందన కరువైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా క్రీడాకారులకు ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చాలని ఆయన హితవు పలికారు. చిన్న చిన్న మరమ ్మత్తుల కారణంగా చూపి స్పోర్ట్స్ హాస్టల్‌లో కుట్రతో తిరుపతికి తరలించేందుకు చేస్తే హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకువస్తామని హెచ్చరించారు. క్రీడా సంఘాల జేఏసీ నాయకులు నాగరత్నమయ్య, శ్రీనివాసులు, నరేంద్రచారి నాయుడు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను తెలియజేయండి

– సింగిల్ విండో అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి – ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి సమన్వయ సమావేశం



**గడివేముల, డిసెంబరు 24, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని సమైక్య కార్యాలయంలో బుధవారం వ్యవసాయశాఖ, సెర్ప్, పశువైద్యశాఖ, ఉద్యానశాఖ, అనుబంధ శకల అధికారులతో కలిసి ప్రకృతి వ్యసాయ విభాగం ఎ.డీపీఎం ఆధ్వర్యంలో మండల సా ్థయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి పాల్గొని ప్రతి గ్రామంలో రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. పెట్టుబడి ఖర్చులు తగ్గడం, నేల సారవంతత పెరగడం, పంట దిగుబడులు మెరుగుపడడం ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలు లభిస్తాయన్నారు. పశువైద్యాధికారిణి హరిణి మాట్లాడుతూ మహిళలందరూ ఇంటి వద్ద పెరటి తోటలు ఏర్పాటు చేసుకుని ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ధాన్యాలు, కూరగాయలు, ఆకు కూరలను కుటుంబ అవసరాలకు వినియోగించడంతో పాటు గ్రామంలోని ఇతర కుటుంబాలకు కూడా అందించాలన్నారు. దీని ద్వారా కుటుంబాల ఆరోగ్యం మెరుగు పడడమే గాకుండా గ్రామ స్థాయిలో సమగ్ర ఆరోగ్యాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గి, దిగుబడి పెరిగి, రైతులు అధిక ఆదాయం పొందగలుగుతారన్నారు. సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ సంఘాల్లోని ప్రతి మహిళా సభ్యురాలు ఇంటి వద్ద పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవాలని, పొలం ఉన్న మహిళలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించి మెరుగైన ఆదాయం సాధించే దిశగా ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ విభాగానికి చెందిన అదనపు జిల్లా అధికారి అబ్దుల్‌సలాం ప్రకృతి వ్యవసాయం, అమలు విధానాలు, నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫామింగ్ లక్ష్యాలు, కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జ్యోతి, సీసీ చెన్నయ్య, ఎఫ్ఎంటీ రాజశేఖర్, మనోహర్, ఎంఈఓ సుబ్బరామిరెడ్డి, ఆయా శాఖల అధిాఆరులు, ప్రకృతి వ్యవసాయ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 73వ వార్షికోత్సవం



**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు నందు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 73,వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాష్ట్ర కార్యదర్శి సీనియర్ నాయకులు కామ్రేడ్ జి అబ్రహం చేతులు మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. జి అబ్రహం మాట్లాడుతూ 73,వ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అంటే ఒక ఘనమైన చరిత్ర కలిగి ప్రభుత్వంత గుర్తింపు పొందిన సంఘం గుర్తు చేయడం జరిగింది. అలాగే శాఖ అధ్యక్షుడు బాలు నాయక్ మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 1953 డిసెంబర్ 24 వ తేదీన ఆవిష్కరించింది రాష్ట్రంలోనే మొట్టమొదటి ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జండా ఎగరవేసిన అతిపెద్ద సంఘము వైద్య ఉద్యోగుల కోసం త్రీ షిఫ్ట్ డ్యూటీలు కీలక పాత్ర పోషించింది వైద్య ఉద్యోగుల కొరకు అలుపు ఎరగని పోరాటాలు ఎన్నో హక్కులను సాధించడం జరిగింది త్వరలో యూనియన్ సభ్యులుగా చేర్చుకుంటూ జిల్లా కమిటీ తాలూకా కమిటీ ఏర్పాటు చేసి యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తాము అని తెలియజేశారు. ఏఐటీయూసీ నాయకులు మునప్ప. చంద్రశేఖర్. ఎం.డి యూనుస్‌అలీ. శాఖ ట్రెజరర్ సురేష్. మరియు. యూనియన్. నాయకులు ఉరుకుందయ్య. శశి రెడ్డి. మల్లికార్జున. పరశురాముడు. రాజు. శివన్న. సుశీలమ్మ. భాగ్యమ్మ .రామేశ్వరమ్మ . మంగమ్మ. జయలక్ష్మి శివలక్ష్మి. సుశీల నరసింహులు సంజీవ తదితరులు పాల్గొన్నారు

## ఏపీ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆదోని ఆణిముత్యం



**ఆదోనిలీగల్, డిసెంబరు 24, ప్రభాతవార్త ;** ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన నోటిఫికేషన్‌లో ప్రతిభ కనబరిచి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆదోనికి చెందిన సీనియర్ న్యాయవాది జి.రాజేష్ ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని సీనియర్ న్యాయవాదులు ఎస్.ప్రభాకర్ భాస్కర్‌లు అన్నారు. నూతనంగా ఎంపికైన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ తన తండ్రి జి.సి.రంగన్న తన గురువు అని, ఆయన ఒక సీనియర్ న్యాయవాది అని తెలిపారు. రాజేష్ ఆదోని పట్టణంలోని టీజీఎల్ కాలనీవాసి కాగా, 2015 బ్యాచ్‌కు చెందిన వ్యక్తి. ఈయన విజయం పట్ల మిత్రులు ఎం.భాస్కర్, జి.ఈరన్న, బి.టి.చంద్రశేఖర్, వీరేశప్ప, ఈరన్న తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## 26 నుంచి భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ

**మంత్రాలయం, డిసెంబరు 24, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 26వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ రమాదేవి బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 26న టి.నారాయణపురం, ఖగల్లు, కాచాపురం, దిబ్బనదొడ్డి, 27న రాంపురం, బసాపురం, మాధవరం, చెట్నహళ్లి, 29న రచ్చుమర్రి, కల్లుదేవకుంట, సూగూరు, మంచాల, 30న వగరూరు, బూదూరు, చిలకలడోణ, సుంకేశ్వరి, 31న సౌలహళ్లి, మాలపల్లి, పరమాన్‌దొడ్డి, సింగరాజనహళ్లి గ్రామ రైతులకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావునా రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## రైతులు సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయండి

– తహసీల్దార్ రమాదేవి



**మంత్రాలయం, డిసెంబరు 24, ప్రభాతవార్త ;** మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామ రైతులు తమ భూ సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు తెలియజేయాలని మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి అన్నారు. బుధవారం గ్రామంలో భూముల రీ సర్వే పూర్తి కావడంతో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో రీ సర్వే పూర్తి అయినందున రైతులు తమ భూముల వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న సుమారు 850 మంది రైతులకు చెందిన 2720 ఎకరాల భూములను రీ సర్వే చేశామన్నారు. రెవెన్యూ అధికారులు చేసిన రీ సర్వేపై మీకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమకు తెలపాలన్నారు. మీ పొలం సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. వివరాలను సచివాలయం బోర్డుపై ఉంచారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ సరస్వతి, మండల సర్వేయర్ అశోక్, వీఆర్వో ఆనంద్, మాజీ ఎంపీటీసీ రఘునాథ్‌రెడ్డి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారానికే స్పెషల్ క్యాంపులు

– తహసీల్దార్ సుదర్శనం – 26 నుంచి భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ



**దేవనకొండ, డిసెంబరు 24, ప్రభాతవార్త ;** దేవనకొండ మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 26వ తేదీ నుంచి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ సుదర్శనం తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26న పొట్లపాడు, కుంకనూరు, దేవనకొండ, వెలమకూరు, 27న కప్పట్రాళ్ల, కరివేముల, మాచాపురం, గుండ్లకొండ, నల్లచెలిమల, జిల్లెడబుడకల, 30న పి.కోటకొండ, చెల్లెలచెలిమల, 31న తెర్నేకల్, పాలకుర్తి గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## అబాగ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి వరము

**నంద్యాల, డిశంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి :**



రాష్ట్రంలో ఉన్న అబాగ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరము లాంటిదని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు.బుదవారము రాత్రి బనగానపల్లెలోని క్యాంపు కార్యాలయంలో 25మంది లబ్ధి దారుకలు రూ 8.5లక్షలు విలువ చేసే చెక్కులను మంత్రి బిసి పంపిణీ చేశారు. ఇందులో వైద్య సహాయం పొందిన రోగుల, ప్రస్తుత అరోగ్య పరిస్థితి వారి యోగక్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బముగా డేంజర్ స్టేజీలోకి వెల్లి ముఖ్యమంత్రి సహాయ నిదితో తిరిగి జీవము పోసుకున్న వారు మంత్రి బిసి కృతజ్ఞతలు చెప్పారు. ఈసందర్బముగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది అబాగ్యులకు ఒక వరము లాంటిదని చెప్పారు.

## రాజ రాజేశ్వరీ పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు



**కొత్తపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్తః** కొత్తపల్లె మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరీ పాఠశాల నందు బుధవారం కరస్పాండెంట్ పురుశోత్తమ్ రెడ్డి, ప్రిన్సిపాల్ వాసుదేవరెడ్డిలు విద్యార్థులతో కలిసి సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో ఏసుక్రీస్తు పుట్టుక గురించి నాటికను కళ్లకు కట్టినట్టుగా చేయించారు. ఏసుక్రీస్తు జనన విధానంను ఈనాటికి ద్వారా తెలియజేశారు. అదేవిధంగా క్రిస్మస్ పర్వదిన గీతాలకు నృత్యప్రదర్శనలు చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చుక్కల భూములు, నిషేధిత జాబితాలోని భూముల తొలగింపులకు దరఖాస్తులు చేసుకోండి

**పత్తికొండ రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు పత్తికొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులకు సంబంధించి అపరిస్కృ ్రత భూ రికార్డుల సమస్యలు పరిష్కరించుటకు మరియు చుక్కల భూములు, నిషేధిత జాబితాలోని భూముల తొలగింపునకు పత్తికొండ తాసిల్దార్ కార్యాలయం లో నిర్వహించే ప్రత్యేక క్యాంపు లలో గ్రామాల వారిగా కేటాయించిన తేదీలలో దరఖాస్తులు సమర్పించాలని పత్తికొండ తాసిల్దార్ హుస్సేన్ సాహెబ్ రైతులను కోరారు. భూ సమస్యలు పరిష్కరించుటకు చక్కరాల, దేవనబండ గ్రామాలకు ఈనెల 26 తేదీన, చిన్నహుల్తి, పెద్దహుల్తి, హోసూరు గ్రామాలకు ఈనెల 27వ తేదీన, పుచ్చకాయల మాడ, నలక దొడ్డి గ్రామాలకు ఈనెల 29వ తేదీన, దూదకొండ, పందికోన గ్రామాలకు ఈనెల 30వ తేదీన, పత్తికొండ మరియు జూటూరు గ్రామాలకు ఈనెల 31వ తేదీన,గ్రామాల రైతులు వారికి కేటాయించిన తేదీలలో పత్తికొండ తాసిల్దార్ కార్యాలయంలోజరిగే స్పెషల్ క్యాంపులో నందు దరఖాస్తులు స్వీకరించబడునని ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని వారికున్న ఆడంగాలు, నిషేధిత భూములు, చుక్కల భూముల మరియు వివిధ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఆలస్యంగా ప్రారంభమైన జనరల్ బాడీ మీటింగ్..!

**ఆదోని, డిసెంబర్ 24, ప్రభాతవార్త :**



కోరం కోసం సభ్యులు లేక జనరల్ బాడీ మీటింగ్ 11 గంటలకు ప్రారంభం కాల్సిన మీటింగ్ దాదాపు 12 గంటల పైన ఇంచుమించు ఒంటి గంట లోపల ప్రారంభమైంది. బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ బడాయి దానమ్మ అధ్యక్షతన ఇన్చార్జ్ ఎంపీడీవో నాగరాజు జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ జనరల్ బాడీ మీటింగ్ లో పెద్ద హరివరం మండలం వద్దు ఆదోని ముద్దు అని దానాపురం బసాపురం చిన్నహరివనం వివిధ గ్రామాల సర్పంచులు ప్రజలు జనరల్ బాడీ మీటింగ్ లో నేలపై కూర్చొని నిరసన తెలుపుతూ వెలితిపత్రం అందజేశారు. అదేవిధంగా సిపిఎం నాయకులు పెద్దతుంబలం గ్రామాన్ని మండలంగా చేయాలని ఎంపీడీవోకి ఇంటి పథకం అందజేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు శాఖలకు సంబంధించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలపై ప్రత్యేక కార్యక్రమం

**మద్దికెర, డిసెంబరు 24, ప్రభాతవార్త ;**



మండలకేంద్రమైన మద్దికెరలోని తహసీల్దార్ కార్యాలయంలో భూమి కలిగిన రైతుల సమస్యల పరిష్కారానికై, అపరిష్కృత భూ రికార్డుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గుండాల నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉండి రిజిస్ట్రేషన్ కాకుండా ఉన్న భూములు మరియు అడంగల్‌లో ప్రభుత్వ భూములుగా నమోదయ్యి ఉన్న పట్టా భూములకు సంబంధించిన సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు ఈనెల 31వ తేదీలోపల దరఖాస్తులు చేసుకున్న వారి సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలియజేశారు.

## భూరికార్డుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక క్యాంప్‌లు

**గోనెగండ్ల, డిసెంబరు 24, ప్రభాతవార్త :**



గోనెగండ్ల మండలంలో రైతులకు సంబందించిన భూసమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు గాను ఈ నెల 26 నుంచి 31వ తేది వరకు ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ రాజేశ్వరి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ ప్రత్యేక క్యాంప్‌లలో రైతుల నుంచి చుక్కల భూములు, నిషేధిత జాబితాలలో ఉండి రిజిస్ట్రేషన్‌కు అనుమతి లేని భూములు, అడంగల్‌లో ప్రభుత్వ భూములుగా నమోదై పట్టా భూముల సవరణ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంప్‌లు ఈ నెల 26నుంచి డిసెంబరు31వ వరకు ఉదయం 10గంటల నుంచి మధ్యహ్నం 2గంటల వరకు గోనెగండ్ల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. గ్రామాల వారిగా ప్రత్యేక క్యాంప్‌లు డిసెంబరు 26న అలువాలు, అగ్రహారం, బైలుప్పల, కులుమాల,27న నెరుడుప్పల, పెద్దమరివీడు, ఐరన్‌బండ, వేముగోడు, 29న హెచ్ కైరవాడి, కున్నారు, తిప్పనూరు, 30న పెద్దనేలటూరు, గంజహళ్లి, లింగందిన్నె, 31న ఎర్రబాడు, గోనెగండ్ల గ్రామలకు నిర్వహిస్తారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామయ్య,వీఆర్వోలు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

– ఎస్ఐ ఈశ్వరరావు



**హాలహర్వి, డిసెంబరు 24, ప్రభాతవార్త;** వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ఈశ్వరరావు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన హాలహర్విలో వాహనాల తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్సు తదితర రికార్డులను పరిశీలించారు. ఆటో, మినీ టిప్పర్ డ్రైవర్లు పరిమితికి మించి ప్యాసింజర్‌లను ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మైనర్ యువకులు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పోలీసులు గోవర్ధన్, అశోక్, అయ్యస్వామి పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.అబ్దుల్ సుభాన్



**హొళగుంద, డిసెంబరు 24, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా హొళగుంద మండల సీనియర్ నాయకులు బి.అబ్దుల్ సుభాన్ నియమితులయ్యారు. టీడీపీ సీనియర్ నాయకులు బి.అబ్దుల్ సుభాన్ ఎన్నో ఏళ్లుగా టీడీపీ పార్టీ కోసం పనిచేస్తూ, రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ, మచ్చలేని నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారు. అపార సేవాభావం కలిగిన టీడీపీ సీనియర్ నాయకులు బి.అబ్దుల్‌సుభాన్ ఎంతో మందికి సాయం చేస్తూ ఎన్నో సేవలు చేస్తూ తను చేసిన సాయం పబ్లిసిటీకి కాకుండా పబ్లిక్‌కు ఉపయోగపడేవిధంగా తనదైశన శైలిలో వ్యవహరిస్తూ మంచి వ్యక్తిత్వం గలవారిగా కులమతాలకు అతీతంగా మండల ప్రజలందరూ అభిమానించే నాయకుడిగా పేరు సొంపదించుకున్నారు. మండలంలో టీడీపీ కోసం పనిచేసే ప్రతి యువకునికి ప్రాధాన్యత ఇస్తూ టీడీపీ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బి.అబ్దుల్‌సుభాన్‌కు నేడు కర్నూలు జిల్లా పార్లమెర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం పట్ల మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంతం శివప్రసాద్, సహకరించిన మండల నాయకులు, కార్యకర్తలకు బి.అబ్దుల్ సుభాన్ ధన్యవాదాలు తెలియజేశారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను కలిసిన రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం, డిసెంబరు 24, ప్రభాతవార్త;** నూతన టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలిగా నియమించబడిన గుడిసె కృష్ణమ్మను బుధవారం కర్నూలులో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి కలిశారు. శాలువా వేసి బొకే అందజేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీడీపీ జిల్లాధ్యక్షురాలు సూచించినట్లు ఆయన తెలిపారు. గుడిసె కృష్ణమ్మ సారథ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. గుడిసె కృష్ణమ్మని జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం సంతోషంగా ఉందని, సీఎం చంద్రబాబు నాయుడికి, పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## నారాయణ పాఠశాలలో కిసాన్ దివాస్, సపోజ్ క్రిస్మస్ వేడకలు

**ఆదోనిటౌన్, డిసెంబరు 24, ప్రభాతవార్త;**





ఆదోని పట్టణంలోని నారాయణ పాఠశాలలో బుధవారం కిసాన్ దివాస్, సపోజ్ క్రిస్మస్ వేడుకలను పాఠశాల ఏజీఎం రమేష్‌కుమార్, హెచ్ఎం శ్రీలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం రమేష్ మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక లాంటివాడని, ఉద్యోగికి సెలవు వచ్చినా కంపెనీలకు తాళం పడినా ప్రభుత్వాలు స్తంభించినా ఆగిన ప్రపంచాన్ని నడిపించేందుకు పరిగెత్తే వాడే రైతన్న అని తెలిపారు. క్రిస్మస్ పండగ అంటే లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25న జరుపుకునే ముఖ్యమైన పండగ అని తెలిపారు. పండగ విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన టీడీపీ జిల్లాధ్యక్షురాలిని కలిసిన మాజీ ఎంపీపీ

**దేవనకొండ, డిసెంబరు 24, ప్రభాతవార్త;**



నూతన టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలిగా నియమించబడిన గుడిసె కృష్ణమ్మను బుధవారం దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు కలిశారు. శాలువా వేసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీడీపీ జిల్లాధ్యక్షురాలు సూచించినట్లు ఆయన తెలిపారు. గుడిసె కృష్ణమ్మ సారథ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. గుడిసె కృష్ణమ్మని జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడికి, పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

– తహసీల్దార్ లక్ష్మీనారాయణ



**హాలహర్వి, డిసెంబరు 24, ప్రభాతవార్త;** చౌక దుకాణల డీలర్లు కార్డుదారులకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో చౌక దుకాణాల డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 46 చౌకదుకాణాలు ఉన్నాయని తెలిపారు. చౌక దుకాణంలో నిత్యావసర సరుకుల ప్రతికార్డు దారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. డీలర్లు ప్రతినెలా 1వ తేదీ నుంచి నెల ఆఖరి వరకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ బియ్యం పంపిణీ చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయని డీలర్లను హెచ్చరించారు. రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ కాటా ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ రాజశేఖర్, ఆయా గ్రామాల వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

## మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్‌కు ఘన సన్మానం

**హొళగుంద, డిసెంబరు 24, ప్రభాతవార్త;**



హొళగుంద మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు మోయిన్‌ను టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం స్థానిక రైస్‌మిల్లు వద్ద ఘనంగా సన్మానించారు. టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్, కో కన్వీనర్ జాకీర్, జనసేన కన్వీనర్ అశోక్, బుడగ జంగాల రామంజిని, చిన్నహ్యాట సర్పంచ్ హసన్ తదితరులు మోయిన్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ టీడీపీ పార్టీ అధిష్టానం చెప్పిన బాధ్యతలను తూచ తప్పకుండా పాఇస్తూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మోయిన్‌కు మండల స్థాయిలో పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎదగాని ఆకాంక్షించారు. నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం నిష్కల్మషంగా నిస్వార్థంగా పనిచేసే ఒక యువ నాయకుడికి పదవి ఇవ్వడం పట్ల సంతోషంగా ఉందన్నారు. యువకులను ప్రోత్సహిస్తున్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంతం శివప్రసాద్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బి.అబ్దుల్ రహమాన్‌ను మండల టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. టీడీప నాయకులు దిడ్డి నాగప్ప, హుసేన్‌పీరా, సూరన్న, పీరన్న, ముల్లావలి, బూత్ కన్వీనర్లు తాహెర్, వలిబాషా, అల్తాఫ్, ఇబాదుల్లా, లతీఫ్, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్



**కర్నూలు సీటీ ప్రభాతవార్త డిశంబరు 24 :** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గా భాస్కర్ల చంద్రశేఖర్ ను నియమించినట్లు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే శ్రీ బి వి జయనాగేశ్వరరెడ్డి తెలిపారు.

## అర్హత ప్రతిఒక్కరికి ఓటు నమోదు చేయాలి

**కొత్తపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్తః**



అర్హత ఉన్న ప్రతిఒక్కరికి ఓటు నమోదు అయ్యేలా చూడాలని తహశీల్దార్ ఉమా రాణి బిఎల్‌వోలకు సూచించారు. ఆమె బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోలతో సమావేశం ఏరా ్పటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందులో 2002 నుంచి 2025 వరకు ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయాలన్నారు. ఏవరైనా మరణించినా, గ్రామంలో లేకపోయినా రెండు ఓట్లు హక్కులు కలిగి ఉన్నవారికి ఈ మ్యాపింగ్ ద్వారా గుర్తించి వేరుచేయాలని సూచించారు. అదేవిధంగా 18 సంవత ్సరాలు పైబడిన ప్రతిఒక్కరు కొత్తగా ఓటుహక్కుపొందేందుకు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పెండింగ్‌లో ఉన్న కొత్త ఓటు, మార్పులు, చేర్పుల ధరఖాస్తులను వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బిఎల్‌వోలు, విఆర్వోలు పాల్గొన్నారు.

# పండగపూట.. పస్తులే..!

: గ్రామంలో వీళ్లు లేనిదే పరిశుభ్రత ఉండదు
: సంవత్సరాల తరబడి వేతనాల కోసం.. ఎదురుచూపులు
: క్రిస్మస్ పండగ వీరి జీవితాలకు చీకటి గానే మిగిలింది

**ఆత్మకూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండే విధంగా తడి చెత్త పొడి చెత్త సేకరించి స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద గత ప్రభుత్వాలలో గ్రామీణ ప్రాంతాలకు గ్రీన్ అంబాసిడర్స్ కార్మికులను నియమించింది గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే జీతభత్యాలతోనే వీరి జీవితాలు కొనసాగుతున్నాయి ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు అందిస్తామని ప్రభుత్వాలు ఎంతో గొప్పగా చెప్పుకున్నాయి సంవత్సరాల తరబడి గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న గ్రీను అంబాసిడర్స్ కు నెల నెల వేతనాలు అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది క్రిస్మస్ పండుగ సందర్భంగా అన్ని కుటుంబాలు ఆనందోత్సవాలతో పండగ వాతావరణం నెలకొంది నెలల తరబడి పనిచేసిన జీతాల కోసం ఎదురుచూస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై అధికారులు గ్రామ పాలకులు కనికరం చూపలేకపోయారు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో గ్రామాలలో గ్రీన్ అంబాసిడర్స్ కు రావాల్సిన వేతనాల వివరాలు ఇలా ఉన్నాయి... ఆత్మకూరు మండలంలో 16 గ్రామపంచాయతీ లు అందులో 48 కి పైగా గ్రీన్ అంబాసిడర్స్ గా విధులు నిర్వహిస్తున్నారు ప్రతి గ్రామంలో నలుగురు లేక ఐదు మందితో విధులకు హాజరవుతారు వీరికి ప్రతి నెల రూ, 6000 వేలు జీతభత్యాలు అందించే విధంగా గ్రామ ప్రథమ పౌరుడు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో వీరి వేతనాలు చెల్లించే విధంగా చొరవ తీసుకుంటారు గ్రామాలలో ఒక్కరోజు వీళ్ళు సేవలు నిలిచిపోతే ఆ గ్రామమంతా అపరిశుభ్రంగానే ఉంటూ దుర్వాసన వెదజల్లుతూ చెత్తకుప్పల మధ్యలో గ్రామాల అభివృద్ధి కొనసాగుతుంది క్రిస్మస్ పండుగ పర్వదిన సందర్భంగా కుటుంబ సభ్యులతో చీకటి రోజు గడపాల్సిన పరిస్థితి నెలకొంది ఆత్మకూరు మండలంలో ఏ గ్రామంలో ఎన్ని నెలల జీతాలు ఇవ్వాలని విషయాలు తెలుసుకుందాం.. ముష్టపల్లె గ్రామంలో 24 నెలలు, బాపనంతపురం గ్రామంలో 23 నెలలు కృష్ణాపురం గ్రామంలో 10 నెలలు అమలాపురంలో 8 నెలలు కరివేనలో 8 నెలలు కురుకుంద గ్రామంలో 5 నెలలు వెంకటాపురం 10 నెలలు ఇంద్రేశ్వరం 8 నెలలు శ్రీపతిరావుపేట 10 నెలలు సంజీవ్ నగర్ తండా 10 నెలలు సిద్ధపల్లె గ్రామాలతో పాటు సిద్దాపురం కొట్టాల చెరువు గ్రామాలలో అంబాసిడర్స్ కు వేతనాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు వీరి బాధ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన కనికరం చూపులేదు పండగ పూట పస్తులు ఉండాల్సిందే తప్ప చేసేది ఏమీ లేదంటూ దిక్కులు చూస్తున్న గ్రామీణ ప్రాంత పారిశుద్ధ్య కార్మికులకు గ్రీన్ అంబాసిడర్స్ కు పండగపూట వేతనాలు అందిస్తారా లేక సంవత్సరాల తరబడి ఇలాగే పస్తులు ఉంటారా అనే విషయాన్ని వేచి చూద్దాం




# పోతుదొడ్డి కాదు.. మురికిదొడ్డి..!

: గ్రామంలో మురికికంపు
: నడిరోడ్డులో మురికినీటి నిల్వలు

**ప్యాపిలి డిసెంబర్ 24 ప్రభాతవార్త:**

గ్రామాలలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు, పాలకులు ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. పల్లెసీమలలో డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ కోసం కోట్లాది. రూపాయల నిధులను వ్యయం చేస్తున్నప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదని చెప్పవచ్చు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నేతలు, పాలకులు చెప్పే సూక్తులు మాటలకే పరిమితం చేశారు. ప్రతి రోజు పారిశుద్ధ్య పనులను చేయకుండ నెలలో ఒక్క రోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పేరుతో కార్యక్రమ నిర్వహణ వల్ల ఏమి లాభమే పాలకులకే తెలియాలి. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ మండలంలోని గ్రామాలు మురికికూపాలుగా మారుతున్నాయి. పల్లె సీమలలో స్వచ్ఛతను పర్యవేక్షించాలని చేయాల్సిన అధికారులు మాత్రం కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా నిర్వహించి పోటోలకు పోజులు ఇస్తున్నారు. కనీసం ఒక్క రోజు కూడ కార్యక్రమాన్ని చిత్తశుద్ధిగా అధికారులు నిర్వహిస్తే కొంత మేరకు పల్లెసీమలు పరిశుభ్రంగా కనిపిస్తాయి. ప్యాపిలి మండలంలోని పోతుదొడ్డి గ్రామంలో నడిరోడ్డుపై మురికినీటి గుంతలు కనిపిస్తున్నాయి. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. డ్రైనేజీ కాలువలు లేక పోవడం వ ల్లఇళ్ల ముందర మురికి నీరు నిల్వ ఉన్నాయని పేర్కొన్నారు. దీని వల్ల విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పనుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా గ్రామాలు మారడం లేదని వాపోతున్నారు. పోతుదొడ్డి గ్రామం కాస్త మురికిదొడ్డిగా మారిందని స్థానికులు చమత్కరిస్తున్నారు. గ్రామం నడిబొడ్డున డ్రైనేజ్ బ్లాక్ కావడంతో మురికి నీరు నిల్వ ఉండడంతో గ్రామస్తులు ముక్కు మూసుకొని వెళుతున్నారు. ఇలా అయితే రోగాలు రమ్మంటే రావా అని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో మురికినీటి నిల్వల గుంతలను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని గ్రామస్తులు కోరారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి



**బనగానపల్లె డిసెంబర్ 24 ప్రభాతవార్త :**

సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బాధితులకు అందజేశారు. బుధవారము మంత్రి క్యాంప్ కార్యాలయంలో 25 మంది బాధితులకు 8.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము నిరుపేదలు వైద్యం చేయించుకున్న తర్వాత వారి ఖర్చుల నిమిత్తము సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు.

## టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా నరవ శశిరేఖ

: అభినందనలు తెలిపిన మండల టిడిపి నాయకులు

**పెద్దకడబూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు ఇందుకు సంబంధించి బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయం జాబితాను విడుదల చేశారు జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన నరవ శశిరేఖ కు పలువురు టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా శశిరేఖ విలేకరులతో మాట్లాడుతూ తనపై పార్టీ అధిష్టానం నమ్మకముంచి జిల్లా అధికార ప్రతినిధి గా పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి యువనేత నారా లోకేష్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు జిల్లాలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు ఆమె భర్త నరవ రమాకాంత్ రెడ్డి టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గా క్లస్టర్ ఇంచార్జిగా పనిచేస్తున్నారు అతని భార్య నరవ శశిరేఖ కూడా జిల్లా పార్టీలో జిల్లా అధికార ప్రతినిధిగా పదవి రావడం పట్ల రమకాంత్ రెడ్డి అనుచరులు హర్ష వ్యక్తం చేస్తున్నారు

## క్రిస్మస్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

– మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, డిసెంబరు 24, ప్రభాతవార్త;**

క్రైస్తవ మానవాళికి క్రిస్టమస్ పెద్ద పండగని, ప్రశాంతంగా సంతోషంతో జరుపుకోవాలని ఆదోని మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన స్వగృహంలో పాత్రికేయులతో మాట్లాడారు. క్రీస్తుప్రభు జన్మించడం ఓ అద్భుతమని, ఆయన దేవుడైయుండి ఈ భూలోకంలో సాధారణ మనిషిగా జన్మించడం జరిగిందన్నారు. అదే సంతోషమే క్రీస్తు జయంతి అన్నారు. శాంతి, సమాధానం, ప్రేమ, కరుణ, దయ క్రీస్తు చెప్పిన విలువైన మాటలన్నారు. ఆ భగవంతుడు ప్రజలను చల్లగా చూడాలని ఆయన భగవంతుడిని కోరారు. ప్రజలు ఆయురారోగ్యం, సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని, ప్రజలకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమన్నారు.

## సాంస్కృతిక విప్లవకారుడు బసవేశ్వరుడు

: బసవేశ్వరుడి జీవితంపై కవితలకు ఆహ్వానం

**కర్నూలు సీటీ ప్రభాతవార్త :**





డిశంబరు 24 :12వ శతాబ్దానికి చెందిన బసవణ్ణ (బసవేశ్వరుడు) గొప్ప సంఘసంస్కర్త, తత్వవేత్త.కుల, వర్ణ, లింగ భేదాలను వ్యతిరేకించి, మహిళలు, దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించిన మహనీయుడు పై వ్యాసం రాసి పంపాలని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మెహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవచనాలు సామాజిక మార్పులకు కారణమైంది. సామాజిక సంస్కరణలో భాగంగా మూఢనమ్మకాలను, కులవ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. అందరికీ సమానహక్కులు కల్పించాలని పోరాడారు. బసవణ్ణ వచన సాహిత్యం ద్వారా తమ సందేశాన్ని అందించారు. స్త్రీలకు, అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని, వారిని ఉన్నత స్థానంలో నిలబెట్టాలని సమానత్వం కోసం కృషి చేశారు. బసవణ్ణ ఆలోచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఆయనను క్రాంతియోగిగా, సాంస్కృతిక విప్లవకారుడిగా పరిగణిస్తూ కవితలను ఆహ్వానిస్తున్నాము. ఎంపికైన కవితలతో కర్నూలు సాహితీస్రవంతి ఆధ్వర్యంలో కవితా సంకలనం తీసుకువస్తున్నాము. కవిత నిడివి 30 వరసలకు మించి రాయరాదు. కవితతో పాటు, ఫోటో, చిరునామా పంపాలి. ఒకరు ఒక కవిత మాత్రమే పంపాలి. కవితలు పంపేందుకు ఆఖరు తేది:15.01.2026. వివరాలకు 9493375447 సంప్రదించాలి.

# నంద్యాల తెలుగు దేశం జిల్లా కమిటి.. సభ్యుల ఎంపిక

**నందాల, డిశంబరు 24,ప్రభాతవార్త ప్రతినిది :**



జిల్లా తెలుగు దేశం పార్టి అధ్యక్షులుగా గౌరుచరితారెడ్డి ఎంపిక కాగా ప్రదాన కార్యదర్శిగా యన్‌యండి ఫిరోజ్‌ను పార్టి ఎంపిక చేయగా నేడు కార్యవర్గ సభ్యులను మొత్తం ప్రకటించింది. ఇందులో బాగంగా మొత్తంలో 40 మందికి స్థానము కల్పించింది.డోన్‌కు చెందిన శ్రీనివాసులు యాదవ్, వైస్ ప్రసిడెంట్ బనగానపల్లెకు చెందిన అంబాల రామకృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, నందికోట్కూరు చెందిన ప్రసన్నలక్ష్మి, పాణ్యంకు చెందిన యం.గోవిందరెడ్డి, శ్రీశైలంకు చెందిన కంచెర్ల సురేస్‌రెడ్డి, యస్‌జనార్ధనరెడ్డి, నంద్యాలకు చెందిన రామకృష్ణ, అళ్లగడ్డకు చెందిన కల్లూరి శకుంతలమ్మ,సెక్రటరీలుగా డోన్‌కు చెందిన సుదాకరు, , ప్రభాకరరెడ్డి, బనగానపల్లెకు చెందిన మదు, నందికోట్కూరు చెందిన జమాల్ అమమ్మద్, సుదాకరు, పాణ్యంకు చెందిన మధు, శ్రీశైలంకు చెందిన తిమ్మయ్య నంద్యాలకు చెందిని కరీస్మబాను, అళ్లగడ్డకు చెందిన ముల్లా రజాక్ సభ్యులుగా డోన్‌చెందిన మాదవి, బనగానపల్లెకు చెందిన గఫూర్, నందికోట్కూరు చెందిన చెన్నకేశవనాయుడు, పాణ్యంకు చెందిన మారున్న, శ్రీశైలంకు చెందిన కృష్ణుడు, నంద్యాలకు చెందిన సుదాకరుగుప్తా, అళ్లగడ్డకు చెందిన వుశేన్‌బాష, లక్ష్మిదేవి,నాగమ్మ, ఉమాదేవి, సంజన్న, వెంకటరమణ, మంజూల, షాకీరాబాయ్, సయ్యద్‌వుశేని, లకు స్థానము కల్పించారు

# లలితానగర్‌లో.. పగిలిన పైపులైన్..!

**నంద్యాల, డిసెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధిః**

నంద్యాల పట్టణం లలితానగర్‌లో మంచినీటి పైపులైన్ పగిలిపోయిందని సచివాలయం ఫిల్ట్‌వాటర్ వర్కు అధికారులకు చెప్పినా ఫలితం లేదని అప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. మంచినీటి కోసం ఇబ్బందులు పడుతు కొందరు పగిలిన పైపులైన్ నుండి వస్తున్న నీటిని తీసుకుంటున్నారు. కమర్షియల్ కనెక్షన్లు డోమిస్టిక్‌గా ఇవ్వడానికి అయితే రాత్రిళ్లు కూడ పనిచేస్తారు. సమస్య వస్తే మాత్రం రెండు మూడు రోజులు అయినా పట్టించుకోరు నీరు మాత్రం వృధాగా పోతుంటాయి. ఆ వార్డు సచివాలయంలో మంచినీటి సమస్య కాదని ఏసమస్య కోసం సచివాలయంకు వెళ్తే ఎప్పుడు ఏవరు ఉంటారో తెలియని పరిస్థితి సచివాలయాలు ఎందుకు పెట్టారో ఆర్థం కానిపరిస్థితి అక్కడ పనిచేస్తున్న వారు నెలలో కనీసం ఒక్కసారైనా వార్డులో తిరిగితే సమస్యలు గుర్తిస్తారు. సచివాలయాలకు వస్తున్నాం పోతున్నాం అనే దోరణిలోఉన్నారు. మున్సిపల్ అధికారులు పైపులైన్ సమస్య పరిష్కరించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# సిబ్బంది వసతి గృహాలను పరిశీలించిన దేవదాయశాఖ కమిషనర్

**శ్రీశైలం ప్రాజెక్టు డిసెంబర్ 24, ప్రభాతవార్త :**

శ్రీశైలం ప్రాజెక్టుకాలనీలో దేవస్థానం నిర్మించిన సిబ్బంది వసతిగృహాలను బుధవారం నాడు దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వసతి గృహ సముదాయాలలో వెంటనే అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వాహనాల పార్కింగు కూడా తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. అంతర్గత రహదారులతో పాటు గృహ సముదాయంలో తగినంతగా వీధిలైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వసతిగృహాల పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కలను నాటాలని ఆదేశించారు. ముఖ్యంగా కదంబం, బాదం, వేప మొదలైన చెట్లను నాటేవిధంగా చర్యలు చేపట్టాల న్నారు. అదేవిధంగా వసతిగృహాల సముదాయం వద్ద చిన్న ఆలయాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని కూడా




ఆదేశించారు. ఈ పరిశీలనలో దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరు జి.వి.ఆర్.శేఖర్, దేవదాయశాఖ స్థపతి పి. పరమేశ్వరప్ప, దేవదాయశాఖ శిల్పవిభాగపు సలహదారు ఎస్. సుందర్‌రాజన్, దేవస్థానం ఈ ఈ నరసింహారెడ్డి, శ్రీశైల ప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్ కుమార్ తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మంచు కురిసే వేళల్లో డ్రైవర్‌లు జాగ్రత్తలు పాటించాలి

**గోనెగండ్ల,డిసెంబరు,24,ప్రభాతవార్త :**

ప్రస్తుతం చలికాలం కావడంతో ఉదయం పూట,రాత్రి మంచు ఎక్కువగా కురుస్తుంది కావున డ్రైవర్‌లు వాహనాలు నడిపే సమయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి సూచించారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పోలీస్‌స్టేషన్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మేట్ పెటు ట కోవాలని,మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. రోడ్డు నియమనిబంధనలు పాటించాలని కోరారు.ప్రమాదాలు జరిగితే ఆయా కుటుంబాలకు కలిగే నష్టాలను వివరించారు.అలాగే గ్రామాలలో



దొంగతనాలు జరగకుండా ఉండేందుకు గాను రాత్రి బీట్ ఏర్పాటు చేశామన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోయాయని ఇందుకు స్పీడ్ బ్రేకల దగ్గర మలుపులు దగ్గర రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఐ చిరంజీవి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**రోడ్ సేఫ్టీ పరిశీలించినః డీఎస్పీ భార్గవి**

మండల పరిధిలోని హెచ్ కైరవాడి సమీపంలో ప్రమాదపు రోడ్‌ను ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి,ఇన్‌చార్జి సీఐ చిరంజీవి పరిశీలించారు.వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మేట్ పెటుటకోవాలని,మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు.రోడ్డు నియమనిబంధనలు పాటించాలని అన్నారు.అలాగే స్పీడ్ బ్రేకల దగ్గర మలుపులు దగ్గర రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

# రాష్ట్ర అవార్డు అందుకున్న ఆదోని డివిజన్ వినియోగదారుల మండలి ఉపాధ్యక్షుడు

**కర్నూలు సీటీ, డిశంబరు 24 ప్రభాతవార్త :**

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర సివిల్ సప్లైస్ శాఖ ఎండి ఢిల్లీ రావు ఐ ఏ ఎస్ , రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్ గోవింద్ రావు ఐ ఏ ఎస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మిషా ఐఎఎస్, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఈలఖ్య ఐ ఏ ఎస్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ ఈసాబాష కుమారుడు ఆదోని డివిజన్ వినియోగదారుల రక్షణ మండలి ఉపాధ్యక్షులు, గౌసూల్ వరా ,రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు వినియోగదారుల సంఘాలు ముందుంజలో ఉన్నాయని అధికారులు తెలిపారు. బియ్యపు అక్రమ రవాణా ను పూర్తి స్థాయిలో నిర్మూలిస్తామని, వారిపై ఇకనుండి పి డి యాక్టు క్రింద కేసులు నమోదు చేసేందుకు ప్రభుత్వం చట్టంలో మార్పులు చేసిందని అధికారులు తెలిపారుడిజిటల్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిజిటల్



మోసాలు జరగకుండా వినియోగదారుల సంఘం ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు రాష్ట్ర అవార్డు రావడానికి సహకరించిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఐఏ ఎస్ , జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇంచార్జ్ నదీం హుస్సేన్ జిల్లా వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షుడు శివ మోహన్ రెడ్డి కు ఆదోని డివిజన్ వినియోగదారుల రక్షణ మండలి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది, గత రెండు దశాబ్దాలుగా మండలి వినియోగదారులకు సేవలు అందించిన ఫలమే ఈ రాష్ట్రస్థాయి అవార్డు కు నిదర్శనం.

## సుప్రీం ఆదేశాలు.. అమలు చేయాలి

– జిల్లా న్యాయసేవా సదన్ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి



**కర్నూలు డిసెంబర్24, ప్రభాతవార్త లీగల్ :**

ఏడు సంవత్సరాల కంటే తక్కువ శిక్షకు లోబడే నేరాలకు సంబంధించి రిమాండ్‌లో ఉన్న ఖైదీల విడుదలకు సంబంధించి జైలు అధికారులు, జైలు విజిటింగ్ లాయర్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్‌లు సమన్వయంతో పనిచేసి సుప్రీం కోర్టు ఆదేశాల సమర్థవంతమైన అమలయ్యేలా చూడాలని జిల్లా న్యాయసేవా సదన్ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి అన్నారు. జిల్లా ప్రధాన జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్) చైర్మర్ జి. కబర్ధి ఆదేశాల మేరకు, డీఎల్ఎస్ కార్యదర్శి బి. లీల వెంకట శేషాద్రి బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్, ఉప జైలు సూపరింటెండెంట్లు, జైలు విజిటింగ్ లాయర్లు,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్‌లు పాల్గొన్నారు. సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ వారు సతేందర్ కుమార్ అంటిల్ వర్సస్ సీబీఐ, అనదర్ కేసులో అండర్ ట్రయల్ ఖైదీలు (యూటీపీఎస్) సంబంధించి జారీ చేసిన ఆదేశాల అమలుకు రూపొందించిన సవరించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ను విస్తృతంగా చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, బెయిల్‌కు అర్హత కలిగిన అండర్ ట్రయల్ ఖైదీల విడుదలకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. ముఖ్యంగా, అండర్ ట్రయల్ ఖైదీల వివరాలను అండర్ ట్రయల్ ప్రిజనర్ కమిటీ ముందు ఉంచి, విడుదలకు సంబంధించిన చర్యలు వేగవంతంగా చేపట్టాలని సూచించారు.

## భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పతనం..

: డాక్టర్. శంకర్‌శర్మ



**కర్నూలు సీటీ డిశంబరు 24 ప్రభాతవార్త:**

క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద క్రైస్తవ మహిళలకు కర్నూలు కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ చీరలు పంపిణీ చేశారు. కర్నూలు నగరంలోని గాయత్రీ ఎస్టేట్ లోని జై గురుదత్త పాలీక్లినిక్ లో ఆధరణ డేకేర్ సెంటర్ కు చెందిన మహిళలకు డాక్టర్. శంకర్ శర్మ చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను జరుపుకుంటారన్నారు. భారత దేశం మతసామరస్యానికి ప్రతీక అని అన్ని మతాలు, కులాల వారిని సమానంగా గౌరవించాలని కోరారు. ఏదేశమైనా అభివృద్ధి సాధించాలంటే మతసామరస్యం ముఖ్యం అన్నారు. మతసామరస్యం లేకపోతే అల్లర్లు, గొడవలు చోటుచేసుకొని అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. భారతదేశం లౌకిక దేశంగా ఉండాలని స్వాతంత్రం తీసుకుని వచ్చిన పెద్దలు అదే తరహాలో రాజ్యాంగం రచించారన్నారు. వారి ఆశయాలను నెరవేరుస్తూ అందరూ కలిసి మెలిసి అన్ని పండుగలు జరుపుకోవాలని డాక్టర్. శంకర్ శర్మ సూచించారు. క్రిస్మస్ పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యం తో మహిళలకు చీరలు పంపిణీ చేశామన్నారు. పేదరికం శాపం కాకుడదని ఉన్నవారు లేని వారికి వారికి చేతనైనంత సహాయం చేస్తే సమాజంలో అందరూ బాగుంటారని డాక్టర్. శంకర్ శర్మ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

– మృతి చెందిన వ్యక్తి కైరవాడి వాసిగా గుర్తించిన పోలీసులు

**గోనెగండ్ల,డిసెంబరు,24, ప్రభాతవార్త :**



గోనెగండ్ల మండలం పరిధిలోని హెచ్ కైరవాడి,పుట్టపాశం గ్రామాల మధ్య మంగళవారం రాత్రి పొద్దుపోయాక జరిగిన రోడ్డు ప్రమాదంలో హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన కురువ గిడ్డయ్య మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడు గిడ్డయ్యకు భార్య జయలక్ష్మి ,ఇద్దరు కుమారులు ఉన్నారు.గిడ్డయ్య పొలం పనులు, కూలీ పనులు చేస్తు జీవనం సాగించేవాడు.అయితే మంగళవారం రాత్రి తన పొలంలో సాగు చేసుకున్న పంటకు నీరు కట్టేందుకు తన ద్విచక్రవాహనంపై వెలుతున్నాడు.అయితే ఎమ్మిగనూరు కు చెందిన ఆర్‌టీసీ డిపో బస్సు(ఏపీ 21 జెడ్ 0664) మంగళవారం రాత్రి ఎమ్మిగనూరు నుంచి కర్నూలుకు బయలు దేరింది.హెచ్ కైరవాడి నుంచి కోడుమూరు వైపు వెలుతున్న గిడ్డయ్య ద్విచక్రవాహనంను బస్సుడీ కొనడంతో గిడ్డయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.మంగళవారం రాత్రి పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిగా గుర్తించారు.అయితే బుధవారం ఉదయం గ్రామస్థులు,బంధువులు మృతుడు హెచ్ కైరవాడి కి చెందిన కురువ గిడ్డయ్య గుర్తించారు.భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.